

కురవి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- బీఆర్ఎస్‌లో పలువురు చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

కురవి, అక్టోబర్ 30: బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో కురవి గ్రామానికి చెందిన గాజుల రాము, గుంజ ఆనంద్‌లతోపాటు పలువురు బీఆర్ఎస్ చేరారు. వారికి ఎమ్మెల్యే కండావాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి అని ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించి గెలించాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంగెం భరత్, కురవి యూత్ అధ్యక్షుడు వేమిశెట్టి శ్రీనివాస్, దుడ్డెల వినోద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

దంతాలపల్లి, అక్టోబర్ 30: మండలంలోని రామవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మార్త శ్రీనివాస్ తండ్రి శంకరయ్య (మాజీ ఆర్మీ ఉద్యోగి) అనారోగ్యంతో మృతి చెందగా, మృతదేహంపై సోమవారం డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఇదే గ్రామానికి చెందిన దైద యాకయ్య ఇటీవల మృతి చెందగా, అతడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమతి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మ రాపు వేణు, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబోయిన కిశోర్‌కుమార్, నాయకులు గౌతమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భరత్, సర్పంచ్ సారంగపాణి ఉన్నారు.



రామవరంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

## బాధిత కుటుంబానికి ఉషాదయాకర్‌రావు పరామర్శ

నర్సింహులపేట, అక్టోబర్ 30: మండల కేంద్రమైన పెద్దవంగరలో స్థానిక వీఆర్ఏ ముద్దరబోయిన అంజయ్య తల్లి నర్సమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. పరామర్శించిన వారిలో పాలకుర్తి దేవస్థానం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు సుధీర్‌కుమార్, రాము ఉన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఉషాదయాకర్‌రావు

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రవి ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబర్ 30: మండల కేంద్రంలోని యువచైతన్య ఆటో యూనియన్ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. దేవరుప్పులకు చెందిన పసుల రవి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా జాటోత్ నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా చింత యాదగిరి, కోశాధికారిగా బొందుగుల యాకస్వామి, గౌరవాధ్యక్షుడిగా ఉల్లి చంద్రసేనాచారి, కార్యవర్గ సభ్యులుగా చల్మారెడ్డి, మల్లారెడ్డి, రమేశ్, శ్రీనివాస్, యాకయ్య, భిక్షపతి, పరశురాములు, సోమసుందర్ ఎన్నుకున్నారు.

## డోర్నకల్‌ను అభివృద్ధి చేసిన రెడ్యానాయక్‌ను గెలిపించుకోవాలి

- రైతుబంధు సమితి మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి
- గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం
- అభివృద్ధి, పథకాలు, మ్యానిఫెస్టోలోని హామీలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన నాయకులు



నర్సింహులపేట: వంతపడలలో ప్రచారం నిర్వహిస్తున్న మధుసూదన్‌రెడ్డి, నాయకులు

నర్సింహులపేట, అక్టోబర్ 30: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రైతుబంధు సమితి మండల కన్వీనర్ యల్లు మధుసూదన్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని వంతడపల తండా, వస్రతండా గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని, ప్రజా సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని హామీలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ గుగులోత్ రమేశ్, కిషన్‌రావు, జైపాల్‌రెడ్డి, విక్రమ్, వీరస్వామి, వెంకట్‌రెడ్డి, రెడ్డి, భిక్షపతి, వెంకటేశ్వర్లు, యూత్ సభ్యులు భద్రు, బాలు, ఎల్లయ్య, బీష్మాచారి, ఉపేందర్, సాయి పాల్గొన్నారు.



తొర్రూర్‌లో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు, బీఎస్ఎఫ్ బలగాలు

## ఎన్నికల్లో నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

డీఎస్పీ వెంకటేశ్వరబాబు

### తొర్రూరులో కేంద్ర బలగాల కవాతు

తొర్రూరు, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీశ్ ఆధ్వర్యంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల్లో నేరాల నివారణకు, అందరూ శాంతియుతంగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా ఇచ్చేందుకు కేంద్ర బలగాలు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అండగా ఉంటారని, ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకే కవాతు నిర్వహిస్తున్నారని, ఎలాంటి ఒత్తిళ్లకు లోను కావద్దని సూచించారు. కవాతులో ఎస్సైలు రాంజీనాయక్, అరుణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సరిత

తొర్రూరు, అక్టోబర్ 30: ఉచిత న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్ పర్సన్ మట్ట సరిత అన్నారు. మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ సేవల ద్వారా (న్యాయ చైతన్య రథం) కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. న్యాయ సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్యవివాహాల వల్ల వచ్చే ఇబ్బందులు, పరిణామాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, పోక్సో చట్టం గురించి వివరించి మైనర్లు వాహనాలు నడపకూడదని, నడిపితే నేరమన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్ నాగవాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేశ్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం అశోక్, సీనియర్ న్యాయవాది వల్లపు మహేశ్, ఎస్సై జగదీశ్, న్యాయవాదులు ఘణపురం రామకృష్ణ, కృపావతి, లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితికి రాజీనామా..

- కోదండరామ్‌కు లేఖ పంపిన ఆకుల సతీశ్-రజని దంపతులు
- త్వరలో బీఆర్ఎస్‌లో చేరిక



రాజీనామా లేఖను చూపుతున్న ఆకుల సతీశ్-రజిని దంపతులు

జనగామ, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ జన స మితి రాష్ట్ర నాయకులు, జనగామకు చెందిన ఆకుల సతీశ్ కుమా ర్, ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర మహిళ నాయకురాలు ఆకుల రజిని సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు వారు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు లేఖను పంపించారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కోదండరామ్‌తో కలిసి పోరాటంలో భాగస్వాములయ్యారు. కోదండరామ్‌కు అత్యంత సన్నిహితుడుగా ఉన్న ఆకుల సతీశ్ కుమార్ దంపతులు త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది. జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం వీరిద్దరు క్రియాశీలంగా పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## సమస్యాత్మక కేంద్రాల్లో భారీ పోలీస్ బందోబస్తు

తరిగొప్పుల, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు భారీ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామని, సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేశ్ నేతృత్వంలో స్పెషల్ పార్టీ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అందరూ పాటించాలని ఆయన కోరారు. లేకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సాయిరమణ, ఎస్సై సతీశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.